ఈనాడు
epaper.eenadu.net

# నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర ఆచార్యులు ఎం.శివకుమార్ అన్నారు. కేబీఎన్ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం, పీటీటీఎన్ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే మినీ ఫిజిక్స్ ట్రైనింగ్ అండ్ టాలెంట్ సెర్చ్ కార్యశాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను భౌతిక శాస్త్రంలో నిపుణులుగా తీర్చిదిద్దేందుకు కార్యశాల ఎంతగానో దోహదపడుతుందన్నారు. భౌతికశాస్త్రంలో లోతైన అధ్యయనం చేసేందుకు అవసరమైన మౌలిక జ్ఞానాన్ని అందించడమే కాకుండా పరిశోధనల దిశగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యశాలలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐసీఎఫ్ఐఏఐ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర నిపుణులు టి.శ్రీచరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు భౌతికశాస్త్రం పట్ల కొంత భయాందోళన కలిగి ఉంటారని, వారిని ప్రోత్సహించడమే కాకుండా నిపుణులుగా తీర్చిదిద్దడం ఈ కార్యశాల లక్ష్యమని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్ కే.నవీన్‌కుమార్, విభాగాధిపతి సంధ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్నఆచార్యులు శివకుమార్**

Date : 18/12/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA WEST )
PageNo : Page 01